

# సూర్య

www.suryaa.com

# ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా

గురువారం,11 సెప్టెంబర్ 2025

8 పేజీలు




## వేగవంతంగా స్మార్టు రేషన్ కార్డులు పంపిణీ

**- అధికారులకు జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ఆదేశం**

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లాలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ, అందరికి ఇళ్లు పరిశీలనా కార్యక్రమాన్ని యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆదేశించారు. బుధవారం పౌర సరఫరాలశాఖ అధికారులు, తహశీల్దార్లతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ, అందరికి ఇళ్లు, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి సమీక్షించారు.ఈసందర్బంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో అందరికి ఇళ్లు పథకం ప్రక్రియకు సంబంధించివిచారణ కార్యక్రమాన్ని సోమవారం నాటికల్లా పూర్తిచేయాలని ఆదేశించారు. కేవలం 1390 ఇళ్లకు సంబంధించి విచారణ పూర్తిచేయవల్సివుందని వెంటనే పరిశీలించి నివేదిక సమర్పించాలన్నారు.జిల్లాలో 6.14లక్షల స్మార్ట్ రేషన్‌కార్డుల పంపిణీకి గాను ఇంతవరకు 4.54లక్షల కార్డులు పంపిణీ చేశారన్నారు.మిగిలిన స్మార్ట్ రేషన్ కార్డులను రానున్న రెండు రోజుల్లో యుద్ధప్రాతిపధికన పంపిణీ పూర్తిచేయలని ఆదేశించారు.సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు, డిఎస్ఓ విలియంమ్స్, ఆర్డిఓలు,తహశీల్ధార్లు,తదితరులు పాల్గొన్నారు.



## పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి

**- కౌశలం సర్వే,పిల్లల ఆధార్ బయోమెట్రిక్, వాట్సాప్ గవర్నెన్స్ పూర్తి చేయాలి**

**భీమవరం,మేజర్‌న్యూస్ :** కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి బుధవారం వర్క్ ఫ్రం హెూం, ఈ కేవైసీ, వాహనాల ఆధార్ సీడింగ్, తల్లికి వందనం, పారిశుధ్య నిర్వహణ తదితర అంశాలపై మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ తల్లికి వందనం పథకంలో భాగంగా తల్లుల బ్యాంకు ఖాతాలో ఇంకను కొంతమందికి వివిధ కారణాల దృష్ట్యా నగదు జమకాకపోవడంపైఉన్న సమస్యలను సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. 5నుండి7 సంవత్స రాల మధ్య వయసు కలిగిన మరియు 15 నుండి 18 సంవత్సరాల వయసు మధ్య గలిగిన పిల్లలందరికీ ఆధార్ బయోమెట్రిక్‌ను అప్డేట్ చేయాలని సూచించారు.కౌశలం సర్వేత్వరితగతినపూర్తి చేయాలన్నా రు. వాహన పోర్టల్‌లో ఉన్న అన్ని రకాల వాహనాలకు ఆధార్ సీడింగ్ పూర్తి చేయాలని తెలిపారు. వాట్సాప్ గవర్నెన్స్ మనమిత్ర యాప్ ద్వారా పౌరులకు అందే సేవలపై విస్తృతమైనప్రచార కార్యక్రమాలు చేపట్టాలన్నారు.జిల్లాలోని అన్ని గ్రామాలు, పట్టణాల్లో పారిశుధ్య నిర్వహణను అధికారులు నిరంతరం పర్యవేక్షించాల న్నారు. గ్రామాలు,పట్టణాలుపరిశుభ్రంగా ఉండేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రస్థాయిఐ.వి.ఆర్.ఎస్ ప్రజాభిప్రాయ సేకరణలో ప్రభుత్వ పథకాలు అమలు

- తరువాయి 2లో..

## పోలీస్ శిక్షణా కేంద్రాన్ని సందర్శించిన తమిళనాడు డిజిపి

**పెదవేగి,మేజర్‌న్యూస్ :** డాక్టర్ సందీప్ రాయ్ రాథోడ్ ,డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ట్రైనింగ్, తమిళనాడు,ఏలూరు రేంజ్ ఐజి జివిజి అశోక్ కుమార్,జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్‌తో కలిసి బుధవారం జిల్లాలోని పెదవేగి డిస్ట్రిక్ట్ ట్రైనింగ్ సెంటర్‌ను సందర్శించారు.ఈ సందర్శనలో భాగంగా డిజిపి పెదవేగి ట్రైనింగ్ సెంటర్‌లో పోలీస్ సిబ్బందికి శిక్షణలో కల్పిస్తున్న మౌలిక సదుపాయాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరంశిక్షణ సిబ్బందినివాసాలు, ఆహార పదార్థాల నాణ్యత, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి రూపొందించిన పాఠ్యాంశాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.శిక్షణలో సమగ్రత ,నాణ్యతను గురించి ఈ సందర్శన జరిగిందని అధికారులు తెలిపారు. భవిష్యత్ పోలీస్ అధికారులకు ఉత్తమ శిక్షణఅందించడానికి అవసరమైన మార్పులు గురించిచర్చించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ అడ్మిన్ ఎన్ సూర్య చంద్రరావు ,డిటిసి, డీఎస్పీ ప్రసాద్,నూజివీడు డిఎస్పి కెవివి ఎన్‌వి ప్రసాద్, ఎస్‌బి ఇన్స్పెక్టర్ మల్లేశ్వర రావు ,డిటిసి ఇన్స్పెక్టర్ రామ



రావు,పెదవేగి ఇన్స్పెక్టర్ సిహెచ్ రాజశేఖర్,ఇన్స్పెక్టర్‌ఆకుల రఘు ,ఆర్.ఐ పవన్ కుమార్ ,కృష్ణ జిల్లా ఆర్‌ఐ కృష్ణంరాజు,పెదవేగి ఎస్‌ఐ రామ కృష్ణ ,దెందులూరు ఎస్‌ఐ శివాజీ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## హత్య కేసులో ఆరుగురు నిందితుల అరెస్టు

**- విలేకర్ల సమావేశంలో డిఎస్పి శ్రావణ్ కుమార్ వెల్లడి**



**ఏలూరు రూరల్,మేజర్‌న్యూస్ :** గత నెల 31వ తేదీన ఏలూరు రూరల్ మండలం కొమడవోలు లోని ఇందిరా కాలనీలో రాజేష్ అనే వ్యక్తిపై జరిగిన హత్య కేసులో పోలీసులు పురోగతి సాధించారు. బూరగా చిన్ని ,అతని అనుచరులు రాజేష్ ఇంటికి వెళ్లి బయటికి రమ్మని పిలిచి కత్తులతో దాడిచేసికారులో పరారైన నిందితులను అరెస్టు చేసినట్లు డిఎస్పి శ్రావణ్ కుమార్ బుధవారం మీడియా సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు ఈ హత్య కేసులో ఆరుగురు వ్యక్తులను నేషనల్ హైవే దగ్గరలో రత్న రెస్టారెంట్ వెనుక ఆరుగురు ముద్దాయి లు అదుపులోకి తీసుకుని హత్యకు ఉపయోగించిన కత్తులను,ఎర్టిగా కారును స్వాధీనపరచుకున్నట్లు డిఎస్పి తెలిపారు.ఈహత్యకు ఆధిపత్య పోరు కారణమని తెలిపారు. నిందితుల్లో ముగ్గురిపై పాత కేసులు ఉన్నాయని తెలిపారు. ఈ కేసుకు ప్రధాన పాత్ర పోషించిన బూరగ నాని అలియాస్ విజయ సూర్య అలియాస్ విజయ్ అలియాస్ చిన్న నాని అనే అతనికి సహకరించిన సామంతుల అజయ్ సూర్య అలియాస్ బేసి లంకపల్లి బాలకృష్ణ అలియాస్ బాలు సిగిరెడ్డి సుధాకర్ అలియాస్ సుధా ఉగ్గిన షణ్ముఖ వేణుగోపాల్ అలియాస్ వేణుకటారి పూర్ణ చంద్రశేఖర్ ఈ కేసులో నిందితులుగా ఉన్నారు. అయితే అజయ్ సూర్య అలియాస్ బేసి

- తరువాయి 2లో..

## 12ని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ భీమవరంలో సారధ్యం యాత్ర

**- శోభాయాత్ర,జిల్లా కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం**

**- పర్యటన నేపథ్యంలో భారీ ఏర్పాట్లు చేసిన జిల్లా నేతలు**

**భీమవరం,మేజర్‌న్యూస్ :** భీమవరంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ 12వ తేదీ శుక్రవారం నిర్వహించనున్న సారధ్యం యాత్రను విజయవంతం చేయాలని బిజెపి పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవికోరారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ శుక్రవారం భీమవరంలో సారధ్యం యాత్ర నిర్వహిస్తున్న నేపథ్యంలో ఏర్పాట్ల పైన జిల్లా బిజెపి కార్యాలయంలో నాయకులు చర్చించారు. ఈ సందర్భంగా అయినంపూడి శ్రీదేవి మాట్లాడుతూ శు క్రవారం ఉదయం 7.45 గంటలకు డిఎన్‌ఆర్ గ్రౌండ్ వద్ద చాయ్‌పే చర్చ కార్యక్రమం ఉదయం 9.30 గంటలకు స్వాతంత్ర సమరయోధులు అల్లూరి



సీతారామరాజువిగ్రహానికిపూలమాలవేసే కార్యక్రమం లో రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ పాల్గొంటారని అన్నారు. ఉదయం 10 గంటలకు మున్సిపల్ కార్యాలయం వద్ద నుండి వెంకట్రామ థియేటర్ రోడ్డు,ప్రకాశం చౌక్, నటరాజ్ థియేటర్

- తరువాయి 2లో..

# రసాయనరహిత వ్యవసాయ సాగుపై దృష్టి సారించండి

**- రైతులకు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సూచన**



**భీమవరం,మేజర్ న్యూస్:** జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ పథకంలో భాగంగా కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరంలో వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ, పశు వైద్య శాఖ, డిఆర్డిఏ శాఖలతో జిల్లా స్థాయి కాన్సెర్వెన్సీ సమావేశం బుధవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ రసాయనక ఎరువులు, పురుగుమందుల వినియోగించకుండా, జీవసంబంధమైన పదార్థాలను ఉపయోగించి ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఇప్పటికే 75 గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు నడుస్తోందన్నారు. నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్ క్రింద కొత్తగా 140 గ్రామాలలో ప్రకృతి వ్యవసాయ సాగుకు సంబంధిత శాఖల సమన్వయంతో ఒక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రకృతి వ్యవసాయ సాగుపై అవగాహన పెంచేందుకు గ్రామస్థాయిలో విస్తృతంగా ర్యాలీలు, సమావేశాలు నిర్వహించి రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రకృతి వ్యవసాయ విధానాలపై ఎస్ హెచ్ జి మహిళలకు శిక్షణ ఇచ్చి ఒక్కొక్క మహిళను ఒక్కొక్క గ్రామానికి కేటాయించి ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలో ప్రకృతి వ్యవసాయం అమలు అవుతున్న విధానం, ఇప్పటివరకు అమలులో ఉన్న గ్రామాలు, అలాగే తాజాగా గుర్తించిన 140 కొత్త క్లస్టర్ల వివరాలను సమగ్రంగా వివరించారు. ఈ సమావేశంలో ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ వై.నూకరాజు,డిఆర్డిఏ పి.డి ఎంఎస్ఎస్ వేణుగోపాల్, వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ, సెర్ప్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్.డి.సి. కార్యాలయం ముట్టడికి ఆదివాసులు సిద్ధం కావాలి



**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** రంపచోడవరంలో ఎస్.డి.సి. కార్యాలయం ముట్టడికి ఆదివాసులు సిద్ధం కావాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను పిలుపునిచ్చారు. ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనేతరుల కబ్జాలో ఉన్న భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని భూమిలేని ఆదివాసులకు పంచాలని ఆయన డిమాండ్ చేసారు. బుధవారం ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో అడ్డతీగల మండలం గొండోలు పంచాయతీ పరిధిలోని సరంపేట గ్రామంలో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను మాట్లాడుతూ గొండోలు పంచాయతీ పరిధిలో వందల ఎకరాల భూములు నాన్ ట్రైబల్ కబ్జాలో ఉన్నాయని, వాటన్నిటిని ప్రభుత్వం స్వాధీన పరుచుకొని భూమి లేని నిరుపేద ఆదివాసులకు పంచాలని ఆయన డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో పూర్వం నుంచి నివసిస్తున్న ఆదివాసులు చాలామందికి వ్యవసాయం చేసుకోవడానికి ఎకరం భూమి లేదని, కానీ బయట ప్రాంతం నుంచి వలస వచ్చిన నాన్ ట్రైబల్స్ లకు వందలాది ఎకరాలు ఎక్కడినుంచి వచ్చాయని ఆయన ప్రశ్నించారు. ఆదివాసులు తాతల కాలం నుంచి సంపాదించిన వందలాది ఎకరాలను వలస నాన్ ట్రైబల్స్ కబ్జా చేసారని, దీని కారణంగా చాలామంది ఆదివాసీలు నిరుపేదలుగా మారారని, కనీసం వ్యవసాయం చేసుకోవడానికి ఎకరం భూమి లేదని ఆయన ఆవేదన వ్యక్తంచేసారు. గొండోలు పంచాయతీ పరిధిలోని నాన్ ట్రైబల్ కబ్జా భూములను ప్రభుత్వం సర్వే చేసి భూమిలేని నిరుపేద ఆదివాసులకు పంచకపోతే ఉద్యమం ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. అదేవిధంగా రంపచోడవరం నియోజకవర్గం పరిధిలో వేలాది ఎకరాల భూములు వలస నాన్ ట్రైబల్స్ కబ్జాలో ఉన్నాయని, వాటన్నిటిని ప్రభుత్వం పట్టించుకోకుండా పోలవరం పునరావాసం కోసం మళ్లీ చాలామంది నాన్ ట్రైబల్స్ దగ్గర కోట్లాది రూపాయలు పెట్టి భూములు కొంటున్నారని ఆయన ఆరోపించారు. అసలు ఏజెన్సీ ప్రాంతంలో 1/70 చట్టం అమల్లో ఉన్నప్పటికీ 1970 తర్వాత నాన్ ట్రైబల్స్‌కు పట్టాలు ఎక్కడి నుంచి వచ్చాయని ఆయన ప్రశ్నించారు. అధికారులు కమీషన్లకు కక్కుర్తి పడి ఆదివాసి భూములను ప్రభుత్వ భూములను తప్పుడు మార్గంలో నాన్ ట్రైబల్స్ పేరుతో పట్టాలు చేశారని ఆయన ఆరోపించారు. నాన్ ట్రైబల్స్ కబ్జాలో ఉన్న భూములను ఏజెన్సీలో భూమిలేని నిరుపేద ఆదివాసులకు పంచాలని, అదేవిధంగా పోలవరం ప్రాజెక్టు కింద నిర్వాసితులుగా మారుతున్న ఆదివాసీ గ్రామాలకు కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి కొనకుండా ఏజెన్సీ లో నాన్ ట్రైబల్స్ కబ్జాలో ఉన్న భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని వారికి కేటాయించాలని, దీనివలన ప్రభుత్వ ధనం వృధా కాకుండా ఉంటుందన్నారు. అదేవిధంగా ఏజెన్సీలో అక్రమ కట్టడాలపై నిర్లక్ష్యం వహిస్తు, అన్ని ఆధారాలతో ఎల్‌టిఆర్ కేసులు నమోదు చేసినప్పటికీ రంపచోడవరం ఎస్‌డిసి కార్యాలయంలో ఉద్దేశ పూర్వకంగానే ఎల్‌టిఆర్ కేసులు పెండింగ్‌లో ఉంటున్నాయని ఆయన విమర్శించారు. అధికారుల నిర్లక్ష్యం నిరసిస్తూ ఎస్‌డిసి కార్యాలయాన్ని ముట్టడినున్నట్లు ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు తీగల బాబురావు, డివిజన్ కోఆర్డినేటర్ పీతా ప్రసాద్, నాయకులు కారు బాబురావు, సింగోజి సత్తిబాబు, కురసాల అప్పలకొండ, సాగిని వీరమ్మ, కొసరమని రాజు, వీరభద్రం, సావిత్రి, రాంబాబు, లింగబాబు, సీతారత్నం, గౌరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జగన్మోహిని కేశవస్వామి అన్నదాన పథకానికి విరాళం

**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ర్యాలీ జగన్మోహిని కేశవస్వామి నిత్య అన్నదాన పథకానికి బుధవారం నెల్లూరుకు చెం దిన నందనవనం వేంకట సుబ్బారావు, వసుమతి దంపతులు రూ.10,116లు విరాళంగా అందించారు. దాతలకు ఆలయ అర్చ కులు ఆశీర్వచనం చేయించి, శ్రీ స్వామివారి శేష వస్త్రంతో సత్కరిం చారు. ఈవో భాగవతుల వెంకటరమమూర్తి, సిబ్బంది స్వామివారి చిత్రపటం అందించారు.

# ముగ్గు ముసుగులో రేషన్ బియ్యం తరలింపు ?

**- బహిరంగంగా దందా - పట్టించుకోని అధికారులు**

**టి.నరసాపురం,మేజర్ న్యూస్ :** టి.నరసాపురం మండలంలోని గండిగూడెంలో చౌక డిపో వద్దే బహిరంగంగా బియ్యం కొనుగోలు చేస్తున్న వ్యాపారులు. ఒక వ్యక్తి ఎన్నిసార్లు బహిరంగంగా షాపువద్దే బియ్యం కొన్నా అతనిని ఎవరు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. కారణం నేను ముగ్గు అమ్ముకునే వాడిని వాళ్ళు ఇస్తున్నారు ముగ్గు తీసుకొని వెళ్తున్నాను అని చెబుతూ ఉంటారు. ముగ్గు ముసుగులో బియ్యం దందా జరుగుతూనే ఉంది. డీలర్ సహాయంతోనే ఈ దందా జరుగుతున్నట్లు బహిరంగంగానే ప్రజలు చెప్పుకుంటున్నారు. ఎవరు అమ్మినా ఆ వ్యాపారికి మాత్రమే అమ్మాలి అనే రూల్ కూడా ఈ గ్రామంలో పాస్ చేశారట. గ్రామస్థులు ఏంటి దందా అని అడగగా ఈ గ్రామాన్ని తాను పాట పడుకున్నాను. బియ్యం అమ్మితే తనకే ఆమ్మాలి అని అంటున్నాడని,ఈ విషయం అక్కడున్న గ్రామస్తులుకి ఆచ్చెర్యం కలిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఎవరు అమ్మిన ఒకరికే అమ్మాలని, ఇవన్నీ కూడా ఒక వ్యక్తి రెండు రోజులకు ఒకసారి వచ్చి లారీల ద్వారా తరలిస్తారని, అయినా అడిగే వారు ఎవరు ఉండరని, మండలంలో మొత్తం కూడా అలాగే జరుగుతుందని,. అక్కడ ఉన్న ప్రజలు బహిరంగంగా చెప్పటం చూస్తుంటే బియ్యం దందా ఎంత జరుగుతుందో అర్థం అవుతుంది. రేషన్ దారుడు దగ్గర నుంచి డీలర్ 13 రూపాయలు చొప్పున కొనుగోలు చేస్తూ ఉంటాడని,డీలర్ దగ్గర నుంచి ముగ్గు వ్యాపారి 18 రూపాయలకి కొనుగోలు చేస్తాడని సమాచారం. ముగ్గు వ్యాపారి దగ్గర నుంచి కాకినాడకు సంబంధించిన నలుగురు వ్యాపారులు 23 రూపాయలకి కొనుగోలు చేస్తున్నట్లు స్థానికులు బహిరంగంగానే చెబుతున్నారు. ఇంత దందా జరుగుతున్నా అధికారులు చూసి చూడనట్లు ఉండటంలో ఆంతర్యం ఏమిటి ? అని అంటున్న స్థానికులు.

## పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి

మొదటిపేజి తరువాయి

ద్వారా సాధించిన ప్రగతిలో మన జిల్లా రాష్ట్రంలో మొదటిస్థానంలో ఉండేవిధంగాకృషి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో గ్రామ, వార్డు సచివాలయ అధికారి వై.దోసి రెడ్డి, జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

## హత్య కేసులో ఆరుగురు నిందితుల అరెస్టు

మొదటిపేజి తరువాయి

లంకపల్లి బాలకృష్ణ అలియాస్ బాలు కటారి పూర్ణచంద్రరావు పై నగరంలోని ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో రెండో పట్టణ పోలీస్ స్టేషన్‌లో, భీమడోలు పోలీస్ స్టేషన్‌లో కేసులు ఉన్నాయని ఆయన తెలిపారు. నగరంలో ఎవరైనా రౌడీయిజానికి పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డిఎస్పీ హెచ్చరించారు.

## 12ని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ భీమవరంలో సారధ్యం యాత్ర

మొదటిపేజి తరువాయి

మీదుగా ఆనంద ఇన్ ఫంక్షన్ హాల్ వరకు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ ఆధ్వర్యంలో జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చే బిజెపి కార్యకర్తలు,నాయకులతో పాదయాత్రగా భారీ శోభాయాత్ర జరుగుతుందని ఆమె తెలిపారు.

అనంతరం ఆనంద ఫంక్షన్ హాల్లో ఉదయం 11 గంటలకు జరిగే భారతీయ జనతా పార్టీ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ పాల్గొని కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిస్తారని ఆమె అన్నారు. రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మాధవ్ తొలిసారి జిల్లా పర్యటనకు వస్తున్న నేపథ్యంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు సారధ్యం యాత్రను భారీ విజయవంతం చేయటానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని మాజీ జిల్లా అధ్యక్షులు నార్ని తాతాజీ తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ పర్యటనలో ముఖ్య అతిథులుగా కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమలశాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, రాజ్యసభ సభ్యులు పాకా సత్యనారాయణ తోపాటు జిల్లాలోని బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనున్నారని జిల్లా ప్రధాన కార్యదర్శి తోట గంగరాజు తెలిపారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శ కలిదిండి వినోద్ వర్మ,జిల్లా కోశాధికారి కురెళ్ళ నరసింహారావు, బిజెపి సీనియర్ నాయకులు అల్లూరి సాయి దుర్గరాజు,గవర పవన్ నాయుడు, ఆలమూరి మల్లికార్జున రావు, షేక్ మొహద్దిన్ రాజు, గోవర్ధన్ పాల్గొన్నారు.

## ఎన్ఎంఆర్ కార్మికులకు వేతనాలు పెంపు

**ఏలూరు,మేజర్ న్యూస్:** జిల్లాలో 2025 -26 సంవత్సరమునకు ఎన్ఎంఆర్ కార్మికులకు వేతనాలను పెంపుచేస్తూ జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఖరారు చేసినట్లు ఉప కార్మిక కమీషనరు పి.శ్రీనివాస్ బుధవారం తెలిపారు. ఈ మేరకు ఎన్ఎంఆర్ కార్మికుల వేతనాలకు సంబంధించి 3 కేటగిరీలలో అనగా స్కిల్డ్, సెమీ స్కిల్డ్, అన్ - స్కిల్డ్ వాళ్ళకి వేతనాలను ఖరారు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడమైనదన్నారు. ఒక రోజుకి స్కిల్డ్ కార్మికునికి రూ.710-00 నుండి రూ.730-00, సెమీ స్కిల్డ్ కార్మికునికి రూ. 640-00 నుండి రూ.665-00 ,అన్ - స్కిల్డ్ కార్మికునికి రూ.595-00 నుండి రూ.615-00 గా ఎన్ఎంఆర్‌లకు వేతనాలు పెంపుదల ఖరారు చేయడమైనదన్నారు. ఈ వేతనాలు ఈ ఏడాది ఏప్రిల్ 1 నుండి అమలు లోకి వచ్చునని ఆయన తెలిపారు.

## నైపుణ్యాలు, ఉద్యోగ అవకాశాలపై అవగాహన సదస్సు

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** విద్యార్థులు నైపుణ్యాలు ఎలా పెంపొందించుకోవాలి, అలాగే ఉద్యోగ అవకాశాలపై రంపచోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు అంబుజా ఫౌండేషన్ వారిచే నైపుణ్యాలను ఎలా పెంపొందించుకోవాలి, ఉద్యోగ అవకాశాలు ప్రస్తుత సమాజంలో ఎలా ఉన్నాయి అనే అంశాలపై కళాశాల కెరియర్ గైడెన్స్ సెల్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబుజా ఫౌండేషన్ ప్రతినిధి తులసి రామ్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె వసుధ, కన్వీనర్ రవికుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

# మండలస్థాయిలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్:** పాఠశాల విద్యా కమిషనర్ ఆదేశానుసారం వారధి ఇండియా ఫౌండేషన్ 2025 నిర్వహించు వ్యాసరచన,వక్తృత్వ పోటీలు బుధవారం మండల స్థాయిలో ఆగిరిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈదర హై స్కూల్ ప్లస్ ప్రధానోపాధ్యాయుని సంధిపాము శారద సహకారంతో నిర్వహించిన్నట్లు ఎంఈవో 1ఎస్ హేబేలు,ఎంఈవో కె ఆనంద్ కుమార్ తెలిపారు.ఈ పోటీలకు 8 నుండి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు మండలంలోని ఆరు పాఠశాలల నుండి పాల్గొన్నారని,ఈ పోటీలు ఎంఈవో 1,ఎంఈవో 2 పర్య వేక్షణలో వ్యాసరచన పోటీలకు మొదటి స్థానంలో ఈదులగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులైన ఎస్ కిక్ 10వ తరగతి,వి కీర్తి 10వ తరగతి,పిగగనసిరి 10వ తరగతి విద్యార్థులు మొదటి స్థానం, రెండవ స్థానంలో ఎం సురవరం జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు ఎం శివరాజ్యలక్ష్మి10వ తరగతి, ఎస్కే తస్లిన్ కౌశల్ 9వ తరగతి, కే రూపా దేవి 10వ తరగతి రెండవ స్థానంలో నిలిచారని తెలిపారు. డిబేటింగ్ పోటీలలో మొదటి స్థానంలో ఎం సురవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జి నమ్రతారోస్ 10వ తరగతి,జి రమ్య 10వ తరగతి, ఎం రాజేశ్వరి 8వ తరగతి విద్యార్థులు నిలిచారని,రెండవ స్థానంలో హై స్కూల్ ప్లస్ ఈదర విద్యార్థులైన ఎస్ శ్రీ సంధ్య 8వ తరగతి,పి కీర్తన 8వ తరగతి జి అమూల్య జీవన్ అను 8వ తరగతి విద్యార్థులు ద్వితీయ స్థానంలో నిలిచారిని అన్నారు.ఈ పోటీలకు న్యాయ నిర్మాతలుగా వివిధ హై స్కూల్ ఉపాధ్యా యులుపాల్గొన్నారు.ఎంఈవో లు మాట్లాడుతూ ఈ పోటీలలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులు జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారని,రాష్ట్ర స్థాయి పోటీల్లో నిలిచిన వారికి నగదు బహుమతులు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# 14న భీమవరంలో ఉచిత మెగా వైద్య శిబిరం

**– పోస్టర్‌ను ఆవిష్కరించిన తహసీల్దార్ రావి రాంబాబు**



**భీమవరం,మేజర్ న్యూస్ :** ఈనెల 14వ తేదీన భీమవరంలో నిర్వహిస్తున్న ఉచిత మెగా వైద్య శిబిరాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ రావి రాంబాబు అన్నారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో ఉచిత మెగా వైద్య శిబిరం పోస్టర్ ను ఆవిష్కరించారు. అన్ని రకాల వైద్య పరీక్షలను 10 మంది వైద్యులచే ఉచితంగా చికిత్సలు అందించడం గొప్ప విశేషమని అన్నారు. వండర్ కిడ్స్ స్కూల్ ఛైర్మన్ అల్లు రామకృష్ణ, వినాయక హాస్పిటల్ డాక్టర్ సివిఆర్ గజపతి రాజు మాట్లాడుతూ ఈనెల 14న మెంటే వారి తోటలోని వండర్ కిడ్స్ స్కూల్ వద్ద ఉదయం 9 గంటల నుంచి వినాయక హాస్పిటల్, వండర్ కిడ్స్ స్కూల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని, అన్ని వయసుల వారికి అన్ని వ్యాధులపై ఉచిత పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.గ్యాస్, ప్రేగు, బిపి, షుగర్, థైరాయిడ్,చెవి,ముక్కు, గొంతు, చర్మ వ్యాధి,ఎముకలు,స్త్రీల సమస్యలు, ఊపిరితిత్తులు, కిడ్నీ, అన్ని సాధారణ వ్యాధులకు, కంటి పరీక్షలు నిర్వహించి ఉచిత కళ్ళ జోళ్ళు, ఆపరేషన్లు కూడా చేయిస్తామని అన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ నాగార్జున, రెవెన్యూ అధికారులు, వినాయక హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు ఎమ్మెల్యే డాక్టర్ కామినేని సత్కారం



**కైకలూరు, మేజర్ న్యూస్ :** గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్, శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని బుధవారం కైకలూరు ఎండిఓ కార్యాలయం నందు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన వారిని దుశ్శాలువాలతో సత్కరించి మోమెంటో లు అందజేశారు. ఈ సందర్భంగా కామినేని మాట్లాడుతు మన పెద్దలు తల్లి తండ్రుల తర్వాత స్థానం గురువుకే ఇచ్చారని గురువు తరువాత దైవం అన్నారని అంటే దైవం కంటే గొప్పగా చూసే వ్యక్తి గురువు అని అన్నారు. పురాణాలను చూసుకుంటే మనం దేవుళ్లగా కొలిచే వారికీ కూడా గురువులు వున్నారని అందుకే గురువుకు అంత గౌరవం ఇచ్చారని అలాంటి గురువుల పట్ల ప్రతిఒక్కరు గౌరవంగా మర్యాదగా నడుచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలోఎంపీపీ అడవి వెంకటకృష్ణ, మాజీ ఎమ్మెల్యే కమ్మిలి విట్టల్ రావు, మాజీ జడ్పిటిసి విజయలక్ష్మి, వైస్ ఎంపీపీ మంగనేని రామకృష్ణ, త్రినాధ్ రాజు, ఎన్డీఏ కూటమి నాయకులు ప్రజాప్రతినిధులు, విద్యా శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి బకాయిలు విడుదల చేయాలని కోరుతూ ఉద్యమం

**– ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని**
**ఏపీటీఎఫ్ నేత ప్రసాద్ పిలుపు**



**పెనుమంట్ర,మేజర్న్యూస్ :** ఉపాధ్యాయులకు రావలసిన ఆర్థిక బకాయిలు చెల్లించుటలో ప్రభుత్వ సాచివేతను నిరసిస్తూ ఈ నెల 11 నుండి 17 వరకు నిరసన వారం పేరిట చేపట్టిన ఉద్యమ కార్యాచరణను విజయవంతం చేయాలని ఏపీటీఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షుడు,పి.ఎన్.వి. ప్రసాద్ రావు ఇక్కడ తెలిపారు.ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చి ఉద్యోగ,ఉపాధ్యాయుల కు రివర్స్ పీఆర్సీతో మోసం చేసినట్లే నేటి కూటమి ప్రభుత్వం కూడా ఇచ్చిన హామీలు 15నెలలు గడుస్తున్నా బకాయిలు చెల్లింపులలో జాప్యం చేస్తూ గత ప్రభుత్వ బాటే నడుస్తున్నదని ఆరోపించారు.ముఖ్యమంత్రి ఉద్యోగ,ఉపాధ్యాయుల సంక్షేమానికి డోకాలేకుండా చూసే ప్రభుత్వం మాది అంటూనే పెండింగ్ లో ఉన్న నాలుగు కరువు భత్యం బకాయిలు ఎప్పుడు విడుదల చేస్తారో మాట చెప్పటం లేదన్నారు.

మాది మంచి ప్రభుత్వం అని చెపుతూనే 12వ పీఆర్సీ కమిషన్ నియమించి 30శాతం మధ్యంతర భృతి ఎందుకు ప్రకటించుట లేదన్నారు.సీపీఎస్ రద్దు విషయంలో గత ప్రభుత్వం నమ్మించి మోసం చేసినప్పుడు మేము అధికారంలోకి వస్తే సీపీఎస్‌పై అందరకీ ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకుంటామని చెప్పి ఇప్పుడు ఎందుకు మాట్లాడటం లేదన్నారు.కనీసం సీపీఎస్ అమలకు ముందు వచ్చిన నోటిఫికేషన్ ద్వారా సెలెక్టయిన 2003 డీఎస్సీ వారికి 57 మెమో ద్వారా వెంటనే పాత పెన్షన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## స్వర్ణాంధ్రలో జాతీయ స్థాయి టెక్నికల్ ఫెస్టివల్



**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్:** మండలంలోని సీతారాంపురంలో గల స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాలలో 24 గంటల పాటు జాతీయస్థాయి టెక్నికల్ ఫెస్టివల్ ను నిర్వహించారు. దేశంలోని మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ తదితర ఎనిమిది రాష్ట్రాలకు చెందిన 438 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఇతర రాష్ట్రాలకు చెందిన 40 మంది విద్యార్థులు పాల్గొన్నారు. మొత్తం స్వర్ణాంధ్రతో పాటు 70 కళాశాలలో నుండి ఈ విద్యార్థులు పాల్గొన్నారు. మొదటి బహుమతిగారూ 75వేలు అందజేస్తామని యాజమాన్యం తెలిపింది. బుధవారం ఉదయం 10 గంటల నుండి గురువారం ఉదయం 10 గంటల వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. ఐటీ,డేటా సైన్సుల ఆధ్వర్యంలో నిర్వహించారు. బుధవారం కళాశాలలోని మూడు కేంద్రాలలో నిర్వహించిన ఫెస్టివల్‌ను పాలకవర్గ సభ్యులు అడ్డాల శ్రీహరి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ కె వి సత్యనారాయణ, కోశాధికారి కొండవీటి త్రినాథ్, ప్రిన్సిపాల్ డాక్టర్ సురేష్ కుమార్, రామాయణం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీరాజ్ పురోగతి 2.0పై శిక్షణ కార్యక్రమం



**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన ఆగిరిపల్లి వెలుగు కార్యాలయంలో బుధవారం పంచాయతీరాజ్ పురోగతి 2.0 పై ఒక్కరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించిన్నట్లు ఎంపీడీవో బి భార్గవి తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పంచాయతీరాజ్ పురోగతి 2.0 గురించి వివరంగా వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ఏవో అబ్దుల్ సలాం, పలు గ్రామాల సర్పంచు లు, పలువురు ఎంపీటీసీలు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు,వివిధ శాఖల మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు .

## ఆటో డ్రైవర్లకు రూ.15 వేలు భృతి పట్ల ఎమ్మెల్యే ఆరిమిల్లి హర్షం

**– అనంతపురం సూపర్ సిక్స్ సభ సూపర్ హిట్**



**తణుకు మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లాలో బుధవారం నిర్వహించిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ బహిరంగ సభ విజయవంతం అయ్యిందని తణుకు ఎమ్మెల్యే, పుట్టపర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. వేలాది మంది పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని ఈ సభను విజయవంతం చేశారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే 90 శాతం హామీలు అమలు చేయడంతో రాష్ట్ర ప్రజలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,మంత్రి నారా లోకేష్ లకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారని చెప్పడానికి ఈ సభ విజయవంతం కారణమని అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని ఏకకాలంలో అమలు చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికి చెందుతుందని చెప్పారు. మరో వైపు ఆటో డ్రైవర్లకు రూ. 15 వేలు భృతి చేయడానికి ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం పట్ల ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ హర్షం వ్యక్తం చేశారు. అన్ని వర్గాలను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పడానికి ఆటో డ్రైవర్లకు భృతి ప్రకటించడం ఒక నిదర్శనమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాధాకృష్ణ పేర్కొన్నారు.

# అల్లరి మూకలను కాపాడేది మీరు కాదా కామినేని?

**– సూటిగా ప్రశ్నిస్తున్నానన్న మాజీ ఎమ్మెల్యే దూలం**
**– త్వరలోనే సేవ్ కైకలూరు కార్యక్రమం**



**కైకలూరు,మేజర్ న్యూస్,** స్థానిక మండల పరిధిలోని దానగూడెంలో వినాయకుని ఊరేగింపు సందర్భంగా దళితులపై జరిగిన దాడిని మాజీ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు,వారి కుటుంబ సభ్యులు వెనుక నుండి నడిపిస్తున్నారంటూ కూటమికి సంబంధించిన నాయకులు పలువురు పాత్రికేయ సమావేశం నిర్వహించడం ద్వారా వచ్చిన వార్తలను ఖండిస్తూ, స్థానిక ఏలూరు రోడ్డు లోని వైయస్సార్ పార్టీ కార్యాలయం నందు, బుధవారం జిల్లా వైసిపి అధ్యక్షులు దూలం నాగేశ్వరరావు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఘర్షణకు గల కారణాలను పక్కదారి పట్టించేలా కూటమి నాయకులు పాత్రికేయుల సమావేశంలో తెలియజేశారని,ఇద్దరు వ్యక్తులు మధ్య ఘర్షణను రెండు సామాజిక వర్గాల మధ్య ఘర్షణగా ప్రస్తుత ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ దత్త కుమారుడిగా చెప్పుకునే వ్యక్తి చేసిందని,అల్లరి మూకలను వెంటేసుకుని నియోజకవర్గం నందు అరాచకాలు సృష్టిస్తున్న దత్త కుమారుడి ఆగడాలను కామినేని ఎందుకు అడ్డు కట్ట వేయలేక పోతున్నారని ప్రశ్నించారు.ఇప్పటికైనా ఈ విషయంపై దృష్టి సారించాలని కామినేనికి సూచిస్తున్నట్లు తెలియజేశారు. నియోజకవర్గంలో ఈ దత్త కుమారుడి ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని కామినేని శ్రీనివాస్ ఇస్తున్న భరోసానే కారణమని తెలిపారు. దత్త కుమారుడి ఆగడాలను చెప్పుకుంటూ పోతే చాంతాడంత అవుతుందని,వాటిలో కొన్ని పత్రికా ముఖంగా తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. కూటమి నాయకుడైన ఒక వైశ్య సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కార్యాలయానికి దత్త కుమారుడి చెంచా బ్యాచ్ వెళ్లి గొడవ చేసిన సంఘటన,కైకలూరులోని ఒక బ్యాటరీ షాపు ,చికెన్ షాపు నందు వారు చేసిన ఆగడాలు ,చింతపాడు గ్రామ వాస్తవ్యులపై వారు చేసిన దౌర్జన్యం కాల్ మనీ వ్యవహారం, అన్న క్యాంటీన్ పేరు చెప్పి వసూలు దందా చేసిన వైనం, ఎస్సీ విలేకరిపై దాడి, కైకలూరు మండల పరిధిలో ఎంపీటీసీ పై వారు చేసిన అఘాయిత్యం, కొల్లేటికోట పవిత్ర అమ్మవారి గుడి ఎదుట గత ప్రభుత్వ కాలంలో నిర్మించిన మండపంలో మద్యం అమ్మకాల,ఏలూరు రోడ్‌లో చేపల వ్యాపారిని బెదిరించి 15 లక్షల రూపాయలు డిమాండ్ చేసిన పరిస్థితులు ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఉన్నాయని వీటన్నిటికీ స్థానిక శాసనసభ్యుల అభయహస్తమే కారణమంటూ కామినేని పై దూలం విరుచుకుపడ్డారు. అదేవిధంగా ఈ మధ్యకాలంలో జరిగిన రంగా విగ్రహానికి పేడ పూసిన వ్యక్తుల గురించి మీకు తెలియదా,అదేవిధంగా కలిదిండి మండలంలోని సానా రుద్రవరం గ్రామం లో మైనింగ్ చేసుకున్న వ్యక్తి మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకోగా అది ఎవరివల్లో మీకు తెలియదా ? వారిపై కేసును నమోదు చేయకుండా ఆపింది మీరు కాదా ? అని సూటిగా ప్రశ్నిస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వ పాలనలో తాను ఎక్కడ అవినీతికి పాల్పడలేదని నిజాయితీగా పాలన చేశానని తనపై, తమ కుటుంబ సభ్యులపై ఏ విచారణైనా జరిపించుకోవచ్చుని, సెప్టెంబర్ 5వ తారీఖున జరిగిన ఘటన నందు దాన గూడెం వ్యక్తులకు ఎటువంటి సంబంధం లేదని ఘర్షణలో పాల్గొన్నవారు వివిధ ప్రాంతాలకు చెందిన వారని, ఇప్పటికే ఘర్షణకు పాల్పడ్డ కొందరు వ్యక్తులను పోలీసు వారు అదుపులోకి తీసుకున్నట్లు తెలియ వచ్చిందని ఇంకొక వ్యక్తి అరెస్టును ఎవరు వెనుక నుండి ఆపుతున్నది స్థానిక ప్రజలకు తెలిసిన విషయమేనని అన్నారు. ఇప్పటికైనా పోలీసు వారు ఘర్షణలో పాల్గొన్న మిగతా వ్యక్తులపై కూడా చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని పోలీసు ఉన్నతాధికారులు ఆ విధంగా ముందుకు వెళ్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా త్వరలోనే సేవ్ కైకలూరు నినాదంతో రిటైర్డ్ ఉద్యోగులతో ఒక కమిటీని ఏర్పాటు చేసి కైకలూరు నియోజవర్గాన్ని అరాచక శక్తుల నుండి కాపాడే విధంగా ముందుకెళ్తామని తెలిపారు. ఈ సమావేశం నందు స్థానిక పలువురు వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపరాష్ట్రపతిగా రాధాకృష్ణన్ విజయం పట్ల బిజెపి శ్రేణుల సంబరాలు



తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్ : తాడేపల్లిగూడెం కిరాణా వర్తక మర్చంట్స్ హాల్లో భారత 15వ ఉపరాష్ట్రపతిగా ఎన్‌డీఏ అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ అఖండ విజయం సందర్భంగా తాడేపల్లిగూడెం అసెంబ్లీ బిజెపి ఇంచార్జి ఈతకోట తాతాజీ ఆధ్వర్యములో కేక్ కటింగ్ చేసిన బిజెపి శ్రేణులు స్వీట్స్ ఇచ్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఈతకోట భీమా శంకరరావు తాతాజీ మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్‌కి సంబంధించిన తమిళనాడు చెందిన సి పి రాధాకృష్ణన్ ఒక బిసి కులానికి చెందిన వ్యక్తి అని ఉప రాష్ట్రపతి గా చెయ్యడం బిజెపి పార్టీకి బిసిల పై ఉన్న ప్రేమకు నిదర్శనం అని కొనియాడారు. ఈ కార్యక్రమములో బిజెపి రాష్ట్ర కార్యదర్శి భోగిరెడ్డి ఆదిలక్ష్మి, జిల్లా జనరల్ సెక్రెటరీ దత్తు ప్రసాద్, పట్టణ అధ్యక్షులు దువ్వా శ్రీను, పట్టణ ఇంచార్జ్ పుల్లాజీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోట రాంబాబు, పివి రాఘవులు, రూరల్ మండలం అధ్యక్షులు సమయమంతుల కాశీ విశ్వేశ్వరరావు, పెంటపాడు మండల అధ్యక్షుడు ఇమ్మంది శ్రీను, కర్రి ప్రభాకర్ బాలాజీ, నర్సాపురం మీడియా కన్వీనర్ నరిసే సోమేశ్వం రావు, ముప్పిడి సురేష్ రెడ్డి, గట్టిం సింధు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలు పోషకాహారం తప్పనిసరిగా తీసుకోవాలి

**– డాక్టర్ కోసూరి రామకృష్ణ ఆనంద రాజు**




**పాలకొల్లు, మేజర్‌న్యూస్:** లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో డాక్టర్ ఎం.నవ్య జీవన్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలకు అన్ని రకముల పరీక్షలు చేసి సూచనలు సలహాలు తెలియజేశారు. రోటరీ క్లబ్ పాలకొల్లు అధ్యక్షులు కోసూరి రామకృష్ణ ఆనందరాజు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు ప్రతినెల బరువు ఇతర పరీక్షలు చేయించుకుని. బిడ్డ ఎదుగుదలకు పోషకాహారం తీసుకోవడం ఎంతైనా అవసరమని. రక్తహీనతకు గురికాకుండా ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవాలని తెలియజేశారు. 35 మంది గర్భిణీ స్త్రీలకు పోషకాహారం పెరుగు అన్నం బాక్సులు అందించడం అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. ఆరోగ్య విస్తరణాధికారి గుడాల హరిబాబు, గర్భిణీ స్త్రీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు. మాతా శిశు సంరక్షణ కార్డు పైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జి దినేష్. రోటరీ అధ్యక్షులు డాక్టర్ రామకృష్ణ ఆనందరాజు.కార్యదర్శి పోతాబత్తుల సత్యనారాయణ. చార్టెడ్ అకౌంటెంట్ సురేష్. ట్రెజరర్ గన్నాబత్తుల శ్రీనివాస్. పిహెచ్ ఎన్. పి. ఎలిజిబెత్. సీనియర్ అసిస్టెంట్ రమేష్ బాబు. స్టాఫ్ నర్సులు ముత్యవల్లి. సౌజన్య.సూపర్వైజర్ ఎస్‌కె అమలేశ్వర్రావు. ఎల్లి ప్రసాద్. ఏఎన్ఎంలు. ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అనంతపురం సూపర్ సిక్స్ సభలో నరసాపురం కూటమి నేతలు

**– హాజరయిన విప్ నాయకర్,పొత్తూరి,కొల్లు,కొప్పాడ**

**అనంతపురం/నర్సాపురం,మేజర్‌న్యూస్:** అనంతపురంలో బుధవారం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన సూపర్ సిక్స్ విజయోత్సవ సభలో నరసాపురం కూటమినేతలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్, నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు, రాష్ట్ర మత్స్యకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ సాధికార కమిటీ కన్వీనర్, మాజీ ఏఎంసి చైర్మన్ కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, నరసాపురం మండల అధ్యక్షులు వాతాడి ఉమా మహేశ్వరరావు, మొగల్తూరు మండల అధ్య క్షులు గుబ్బల నాగరాజు, 31వ వార్డు కౌన్సిలర్ పాలూరి నరసింహారావు (బాబ్జీ), తుమ్మలపల్లి



లక్ష్మీనారాయణ, కాగిత వెంకటేశ్వరరావు, యర్రంశెట్టి నాగేశ్వరరావు, పంపన భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి కారుమూరి వ్యాఖ్యలు నిరాధారమైనవి



**ఇరగవరం,మేజర్ న్యూస్ :** మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరావు చేస్తున్న వ్యాఖ్యలు నిరాధారమైనవని కొత్తపాడు సొసైటీ అధ్యక్షులు కారే బాబురావు అన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే రాధకృష్ణ 1200 కోట్లు అవినీతి చేసారని మాజీ మంత్రి చేసిన వ్యాఖ్యలు అత్యంత హాస్యాస్ప దమని అన్నారు.ఆయన అసలు స్పృహలో ఉండే మాట్లాడారో లేక అసూయతో మాట్లాడారో అర్థంకాని విధంగా ఉందన్నారు. అవినీతికి మకుటంలేని మహారాజులు వైసీపీ నాయకులే అన్నారు.స్కాములు చేసి ప్రజల్ని నిండా ముంచిన కారుమూరి రైతులపై కపట ప్రేమ చూపించడం హాస్యాస్పదమన్నారు. విచ్చలవిడి రాజకీయాలు చేసిదానికి ప్రజలు చరిత్రలో గుర్తుండిపోయే విధంగా బుద్ధిచెప్పారన్నారు. ఇంకా ప్రజలను మభ్యపెట్టాలని చూడొద్దన్నారు.

# రైతులను అన్ని విధాల ఆదుకుంటున్న కూటమి ప్రభుత్వం

**– 'దేశం' ఇన్చార్జి పొత్తూరి రామరాజు**



**నరసాపురం,మేజర్ న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గత 5 ఏళ్ల పాలనలో ధాన్యం అమ్ముకున్న రైతులకు ఆ డబ్బులు ఆరు నెలలకి కూడా ఇవ్వకుండా రైతులను నానా ఇబ్బందులకు గురి చేసిందని తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు అన్నారు. మంగళవారం తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ధాన్యం అమ్ముకున్న రైతులకి మూడు రోజులలో ఆ డబ్బులను రైతుల ఖాతాలోకి వేసిందని, అంతేకాక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రైతులకు బకాయిలు పెట్టిన సుమారు 1650 కోట్ల రూపాయలు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ రైతుల బాకీ తీర్చడం జరిగిందన్నారు.కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న రైతులందరికీ అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ప్రతి రైతుకి 20వేల రూపాయలు, ఇందులో మొదట విడతగా 7వేల రూపాయలు ఖాతాలో జమ చేయడం జరిగింది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమానికి పూర్తిగా కట్టుబడి ఉన్నదని రామరాజు అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, రాష్ట్ర మత్స్యకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు, మాజీ ఏఎంసీచైర్మన్ కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్,ఎర్రంశెట్టి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సేవలు వెలకట్టలేనివి

- ఎమ్మెల్యే చిర్రి బాలరాజు వెల్లడి



**బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయుల సేవలు వెలకట్టలేనివని వారి ప్రభావం విద్యార్థులపై సమాజంపై ఎప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. బుట్టాయిగూడెంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్‌లో జువాలజీ అధ్యాపకుడిగా పని చేస్తున్న గుర్రం గంగాధర రావు ఇటీవల రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకి ఎంపికయ్యారు. అవార్డు గ్రహీత గంగాధర్‌ని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు బర్రింకలపాడులోని తన క్యాంప్ ఆఫీస్‌లో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జీవితంలో ఎదగడానికే కాదు మన వ్యక్తిత్వం రూపుదిద్దు కోవడానికి ఉపాధ్యాయుల ప్రభావం ఎంతో ఉంటుందన్నారు. గురువులు చూపిన మార్గంలో నడిస్తే సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు.అనంతరం అవార్డు గ్రహీత గుర్రం గంగాధర్ మాట్లాడుతూ ఈ అవార్డు నిమిత్తం రూ.20 వేల నగదు బహుమతి,మెమొంటో,మెడల్,సర్టిఫికెట్లను గురు పూజోత్సవం రోజున ముఖ్యమంత్రి చంద్రబాబు చే అందుకున్నట్లు తెలిపారు. తాను 2007లో డిఎస్సీలో బయాలజీ ఉపాధ్యాయుడిగా ఉద్యోగం సాధించి జంగారెడ్డి గూడెంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా తన ఉద్యోగాన్ని ప్రారంభించానన్నారు.

లక్కవరం,తిరుమలపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేసి బుట్టాయిగూడెం స్కూల్ కి బదిలీపై వచ్చిన్నట్లు చెప్పారు. 8,9వ తరగతుల జీవ శాస్త్ర పాఠ్య పుస్తక రచయితగా ఎస్సీఆర్టీలో స్టేట్ రిసోర్స్ పర్సన్‌గా ఉంటూ అనేక రాష్ట్ర, జిల్లా స్థాయి టీచర్స్‌కి శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. సర్వ శిక్ష అభియాన్‌లో స్టేట్ సబ్జెక్ట్ కమిటీ ఎక్సపెర్ట్‌గా, పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు విజయకేతనం పుస్తక రచయితగా పనిచేసినట్లు వివరించారు. ప్రస్తుతం బయాలజీ ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శిగా,స్కౌట్ అండ్ గైడ్ జిల్లా ప్రోగ్రామ్ కమిటీ కన్వీనర్‌గా, జన విజ్ఞాన వేదిక సభ్యుడిగా కొనసాగుతున్నట్లు తెలియజేశారు. గతంలో బుట్టాయిగూడెం మండ లంలోని దొర మామిడి పంచాయతీ సెక్రటరీగా 2006- 7 సంవత్స రంలో పనిచేశానన్నారు. మాజీ డిసిసిబి చైర్మన్ కరాటం రాంబాబు, జనసేన జిల్లా నాయకులు కరాటం సాయి, కరాటం రెడ్డి బాబు వేరువేరుగా గంగాధర్ ని అభినందించి బుట్టాయిగూడెం గ్రామానికి ,జిల్లాకి మంచి పేరు తీసుకొచ్చారని గంగాధర్ ని అభినందించారు.

## ఇరిగేషన్ డైరెక్టర్ పదవిని తిరస్కరించిన మాజీ ఎంఎల్‌సి అంగర



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ పదవి పార్టీ అధిష్టానం ఇవ్వడంతో మాజీ ఎంఎల్‌సి అంగర రామ్మోహనరావు ఆ పదవిని తిరస్కరించారు.ఈ అంశం రాజకీయ వర్గాల్లో ,ప్రత్యేకించి టిడిపిలో చర్చనీయాంశంగా మారింది. కాగా అంగర తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ఎన్టీ రామారావు ఆశీస్సులతో దినదిన ప్రవర్ధమానంగా మూడు పర్యాయాలు ఎమ్మెల్సీగా పనిచేశారు, అంచలంచలుగా ఎదిగారు, మాజీ ఎమ్మెల్యే అల్లు వెంకట సత్యనారాయణ వెన్నంటే ఉండి పార్టీలో కొనసాగుతూ, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సిహెచ్ సత్యనారాయణ మూర్తి ఎమ్మెల్యేగా పోటీ చేసిన హయాంలో పార్టీ వెన్నంటే ఉన్నారు. ఇప్పుడు అంగర ప్రస్తుత జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు వెన్నంటే ఉండి తెలుగుదేశం పార్టీకి విధేయుడుగా పని చేస్తున్నారు, ఇటీవల రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ పదవి పార్టీ అధిష్టానం ఇవ్వడంతో ఆయన మనసు నొచ్చుకున్నారు,అన్ని సామాజిక వర్గాలని కలుపుకుని అందరితో మంచిగా ఉండే శెట్టి బలిజ సామాజిక వర్గానికి చెందిన అంగర రామ్మోహన్ రావుకు సముచిత పదవి లభించకపోవడం రాజకీయంగా ఎటువంటి పరిణామాలకు దారి తీస్తుందో అనే చర్చ రాజకీయ వర్గాల్లో నెలకొంది.

## దాతల సహకారంతో విద్యార్థినికి సహాయం చేసిన చెన్నా త్రికళ



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** గ్లోబల్ సపోర్ట్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకురాలు చెన్న త్రికళ ఆధ్వర్యంలో ఓ విద్యార్థినికి ఆర్థిక సహాయం అందించారు. తాడేపల్లి గూడెం శశి కళాశాలలో విద్య నభ్యస్తున్న సత్య వాణికి 16వేల రూపాయల బస్సు ఫీజు చెల్లించారు. సత్యవాణికి తల్లి తండ్రి ఆర్థిక ఇబ్బందుల వల్ల ఆమె బస్సు ఫీజు చెల్లించ లేకపోయారు. దీనితో దాతలు వాణి 10వేల రూపాయలు, వెంకట రమణ రెడ్డి 6వేల రూపాయలు విరాళంగా ఇచ్చారు. గ్లోబల్ సపోర్ట్ ఆర్గనైజేషన్‌కు ఎవరైనా విరాళం ఇవ్వాలనుకుంటే వెంటనే తమ దృష్టికి తీసుకు రావాలని సూచించారు. ఆర్థికంగా వెనుకబడిన వారు వైధవ్యంతో బాధపడుతున్న వారు,ఆర్థిక ఇబ్బందులలో ఉన్న విద్యార్థిని విద్యార్థులకు సహాయం చేసేందుకే ఈ ఆర్గనైజేషన్ కొనసాగిస్తున్నట్లు దాతల ముందుకు రావాలని కోరారు.దాతలు 9133304555 చరవాణిని సంప్రదించాలని సూచించారు.

# జై భీమ్ యువసేన ఫౌండేషన్ వితరణ

- మంచానికే పరిమితమైన మహిళకు రూ.20 వేల సహాయం



**యలమంచిలి ,మేజర్ న్యూస్:** యలమంచిలి లంక గ్రామానికి చెందిన 36 సంవత్సరాల చిలకపాటి మహాలక్ష్మి కుటుంబ ఆర్థిక పరిస్థితులు బాగోలేనందున కువైట్ దేశం వెళ్లారు. అనారోగ్యంతో ఉన్నారని హాస్పటల్‌లో జాయిన్ చేస్తే బ్రెయిన్ క్యాన్సర్ అని చెప్పారు. కష్టాలు పగ పట్టినట్టు ఆమెకు పక్షవాతం వచ్చింది హైదరాబాద్ డాక్టర్ బసవతారక హాస్పిటల్ లో చికిత్స జరిగింది. కొని నెలలలోనే మాట,కాళ్లు అన్ని పని చేయకపోవడంతో మంచం మీద నుంచి లేవలేని పరిస్థితిలో ఉన్నారు. ఆమెకు ఇద్దరు కుమారులు,ఆమె పరిస్థితి తెలుసుకుని జై భీమ్ యువసేన ఫౌండేషన్ సభ్యులు 135 మంది ఈ నెల ఇచ్చిన విరాళం 20వేల రూపాయలు అందజేశారు. జై భీమ్ యువసేన ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, జాతీయ సేవ అవార్డు గ్రహీత గెడ్డం సునీల్ గవాస్కర్ మాట్లాడుతూ ప్రతి నెల దేవుడికి ఏ విధంగా ఇస్తున్నామో అదేవిధంగా మా సభ్యులందరూ నెలకి ఆర్థిక ఇబ్బందుల్లో బాధపడుతున్న ఒక కుటుంబానికి తమ కష్టార్జితములో నుండి కొంత ఇవ్వడం గత మూడు సంవత్సరాల నుండి చేస్తున్నాం అన్నారు.అదేవిధంగా ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, మానవతావాది రాయపూడి భవాని ప్రసాద్ మాట్లాడుతూ ఎవరికి ఆర్థిక సహాయం చేస్తున్నామో వారి కుటుంబా వివరాలు సేకరించి అది అర్హత ఉందో లేదో తెలుసుకొని అర్హులకే ఇవ్వడం చాలా మంచిదని సభ్యులందరినీ అభినందించారు.ఫౌండేషన్ సెక్రటరీ గెడ్డం సందీప్,ట్రెజరర్,కొంబత్తుల వెంకట్, గ్రామ పెద్దలు నాని,హెవెన్ బాబు ,మహిళా సభ్యులు చిలకపాటి స్వప్న,పెదపాటి సోనీ మొదలైన వారు పాల్గొన్నారు.

## తిరుపతి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న కూటమి నేతలు



**తిరుపతి /నరసాపురం, మేజర్ న్యూస్ :** తిరుమల తిరుపతి దేవస్థానంలోని శ్రీవారి ఆలయంలో కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ప్రభుత్వ విప్, నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్,నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు,రాష్ట్ర మత్స్యకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు,రాష్ట్ర అగ్నికుల క్షత్రియ సాధికార కమిటీ కన్వీనర్, మాజీ ఏఎంసి చైర్మన్ కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్,నరసాపురం మండల అధ్యక్షులు వాతాడి ఉమామహేశ్వరరావు,మొగల్తూరు మండల అధ్యక్షులు గుబ్బల నాగరాజు,31వ వార్డు కౌన్సిలర్ పాలూరి నరసింహారావు (బాబ్జీ),తుమ్మలపల్లి లక్ష్మీనారాయణ,యర్రంశెట్టి నాగేశ్వరరావు, పంపన భగవాన్లు బుధవారం దర్శించుకున్నారు.

## మెడికల్ కాలేజీలు ప్రైవేటు పరం చేయడం దారుణం

- బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి ఏలూరి అశోక్ కుమార్



**తణుకు మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో మెడికల్ కాలేజీలు ను ప్రైవేట్ పరం చేస్తూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని బహుజన సమాజ్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని రాష్ట్ర కార్యదర్శి ఏలూరి అశోక్ కుమార్ పేర్కొన్నారు వైద్య విద్యను ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ లకు దూరం చేయాలనే చంద్రబాబు కుట్రలను బీఎస్పీ ఏమాత్రం సహించదని రాబోయే ఎన్నికల్లో ఎస్సీ,ఎస్టీ, బీసీ మైనారిటీ లను ఓట్లు ఎలా అడుగుతారో చూస్తాం అని ప్రజలు కూటమి కుట్రలను గమనిస్తున్నారని తెలిపారు రాజ్యాంగ బద్దంగా రావలసిన రిజర్వేషన్లు ను బహుజనులుకు దూరం చేసి మెడికల్ సీట్లు ప్రభుత్వం అమ్ముకునే స్థాయికి దిగజారింది అని తెలిపారు ఎస్సి ఎస్టీ మైనారిటీలు డాక్టర్ కావాలనే కోరికను చిదిమేస్తున్న కూటమి ప్రభుత్వం భవిష్యత్ లో మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. బహుజన సమాజ్ పార్టీ ప్రజల పక్షాన అణగారిన వర్గాల తరుపున పోరాటం చేయడా నికి ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు ధనుంజయ్ రాష్ట్ర కార్యదర్శి ఆకాశపు బాలరాజు నియోజకవర్గ కన్వీనర్ అడబాల దుర్గ ప్రశాంతి ఇతర నాయకులు పాల్గొన్నారు.

## చిట్యాల ఐలమ్మను స్ఫూర్తిగా తీసుకోవాలి



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్ :** భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన చిట్యాల ఐలమ్మను రజకులు స్ఫూర్తిగా తీసుకోవాలని రాష్ట్రరజక చైతన్య సేవాసంస్థ ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జొన్నాడ శ్రీనివాసు పిలుపునిచ్చారు. స్థానిక యాగర్లపల్లి రజక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన ఐలమ్మ 40వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. రజక చైతన్య సేవా సంస్థ పట్టణ అధ్యక్షులు నారాయణ పురపు నరసింహారావు అధ్యక్షతన నాయకులు ఐలమ్మ చిత్ర పటానికి దండలు వేసి నివాళులు అర్పించారు. ముఖ్యఅతిథి జొన్నాడ శ్రీనివాసు మాట్లాడుతూ ఐలమ్మ ధైర్యసాహసాలు ఎనలేనివని,ఆమె పోరాటం అందరిలో స్ఫూర్తి నింపింది అని కొనియాడారు. నిజాంకు వ్యతిరేకంగా పోరాడిన ధైర్యశాలి ఐలమ్మ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడ్డల నరసింహారావు, యండమూరి మహేష్, కోటిచుక్కల అవతారం, బోగెల్లి రాంబాబు జొన్నాడ కొండయ్య, వెలుదుటి శ్రీనివాసు, వేల్పూరి రమేష్, పాలమూరి అన్నవరం, పోలవరపు సతీశ్, తాపర్తి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# బధిరులు బాగా చదువుకుని జీవితంలో స్థిరపడాలి








**– జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

**భీమవరం,మేజర్ న్యూస్:** భీమవరం డిఎన్ఆర్ కళాశాల ప్రాంగణంలోని శ్రీ రామకృష్ణ సభ భవన్ నందు బుధవారం శ్రీ వెంకటేశ్వర బధిర పాఠశాల 35వ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంకు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర బధిర పాఠశాలను 1985 సంవత్సరంలో అప్పటి ఉమ్మడి తెలుగు రాష్ట్రాల గవర్నర్ డాక్టర్ శంకర్ దయాళ్ శర్మ ప్రారంభించడం జరిగిందన్నారు. 150 మంది వరకు విద్యార్థులు చదువుకునేవారని, నేడు 75 మంది మాత్రమే చదువుకోవడం జరుగుతుందని అన్నారు.ఆత్మస్థైర్యంతో బాగా ఉన్నత చదువులు చదువుకుని మంచి ఉద్యోగాలతో జీవితంలో స్థిరపడాలన్నారు. తొలుత బధిర విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనకు జిల్లా కలెక్టర్ ముగ్ధులై విద్యార్థులను అభినందించారు. చాలా చక్కగా అభినయంతో కూడిన నృత్య ప్రదర్శన చేశారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బధిర పాఠశాల మాజీ సభ్యులు పేరిచర్ల లక్ష్మణవర్మ, డిఎన్ఆర్ కళాశాల అధ్యక్షులు జి.వి నరసింహారాజు, కరస్పాండెంట్ జి.సత్యనారాయణ రాజు, గన్నాబత్తుల తులసమ్మ పెదతాత ట్రస్ట్ అధ్యక్షులు గన్నాబత్తుల శ్రీనివాస్, బధిరుల సంఘం జిల్లా చైర్మన్ చెరుకువాడ రంగసాయి, శ్రీ వెంకటేశ్వర బధిర పాఠశాల ప్రిన్సిపాల్ ఎ.తిరుపతిరావు, రాష్ట్ర చెవిటి సంఘం అధ్యక్షుడు ఏ.లక్ష్మీనారాయణ, ట్రాన్స్ లేటర్ కే రాజు కె.రాజు, ఆహ్వాన కమిటీ వైస్ చైర్మన్ జి.శ్రీనివాసరాజు, ప్రెసిడెంట్ ఎస్.శ్రీనివాస్ వర్మ, అసోసియేట్ ప్రెసిడెంట్ జి. గంగాధరన్, జనరల్ సెక్రటరీ సిహెచ్.తాతారావు, పూర్వపు ప్రిన్సిపాల్, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది, పూర్వపు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌సి,ఎస్‌టి,విజిలెన్స్ కమిటీ సభ్యుల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

**– జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి విశ్వమోహన్ రెడ్డి**



**ఏలూరు,మేజర్ న్యూస్:** జిల్లా షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలపై అత్యాచారాల నిరోధక విజిలెన్సు అండ్ మోనిటరింగ్ కమిటీలో సభ్యుల నియామకం కొరకు జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి విశ్వమోహన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.కమిటీలో షెడ్యూల్డ్ కులాలు, తెగలకు చెందిన 5గురు సభ్యులు,ఓసి., వెనుకబడిన కులాలకు చెందిన ముగ్గురు సభ్యులు నియామకానికి దరఖాస్తులు కోరుతున్నామని, ధరఖాస్తుధారులు జిల్లా వాసులై ఉండాలని,ధరఖాస్తు ధారులు తమ వివరములతో పాటు సామాజిక కార్యకర్తలుగా వారి అనుభవంతో పాటు వారు సాధించిన విజయాలు,ప్రగతి వివరములతో వారి బయోడేటా ను నిర్దేశించిన ప్రోఫార్మలో దరఖాస్తును సమర్పించాలన్నారు. పూర్తి చేసిన ధరఖాస్తులను జిల్లా ఎస్సి సంక్షేమం,సాధికారత అధికారి, సాంఘిక సంక్షేమ శాఖ,అమీనాపేట, ఏలూరు వారి కార్యాలయమునకు ఈనెల 30వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా పంపాలని విశ్వమోహన్ రెడ్డి తెలియజేసారు.

## బిజెపి నేత దారా మధును పరామర్శించిన పార్టీ శ్రేణులు



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ నాయకులు దారా మధు కు పితృవియోగం కలగడంతో వారి కుటుంబాన్ని పరామర్శించిన భారతీయ జనతా పార్టీ నాయకులు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. బుధవారం ధారా మధు నివాసానికి వెళ్లిన భారతీయ జనతా పార్టీ నాయకులు మధు తండ్రి వీరభద్రరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. తండ్రిని కోల్పోయి బాధలో ఉన్న మధును అధైర్య పడవద్దు అని భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు బొరగం వెంకటలక్ష్మి, చాట్రాతి ప్రసాద్, కొండపల్లి దుర్గాప్రసాద్, బిజెపి మండల అధ్యక్షులు గుడ్ల రాము, కోలా లక్ష్మణ, బుగ్గల శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అవసరాలకు అనుగుణంగా అందుబాటులో ఎరువులు

**– రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దు**
**: జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ భాషా**



**పోలవరం,మేజర్ న్యూస్ :** రైతుల అవసరాలకు అనుగుణంగా ఎరువులు పంపిణీ చేస్తామని, ఎరువుల పంపిణీ విషయంలో రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దని జిల్లా వ్యవసాయాధికారి ఎస్.కె. హబీబ్ బాషా విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్ వారి ఆదేశాలతో పోలవరం మండలం ప్రగడపల్లి, వింజరం లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీలో ఎరువుల పంపిణీని హబీబ్ భాషా పరిశీలించారు.ఈ సందర్భంగా హబీబ్ భాషా మాట్లాడుతూ ప్రగడపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీ లో మంగళవారం ఒకరోజునే 62.50 టన్నుల యూరియా రైతులకు పంపిణీ చేశారని, బుధవారం ఉదయం 39 టన్నుల ఎరువులు నిల్వలు అందుబాటులో ఉన్నాయన్నారు. బుధవారం సాయంత్రం మరో 25 మెట్రిక్ టన్నులు యూరియా తాడేపల్లిగూడెం నుంచి వస్తున్నాయన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ వారు కేవలం మూడు గంటల వ్యవధిలో 50 టన్నుల యూరియా లారీలతో పాటు వాటిని దిగుమతి చేసేందుకు కార్మికులను కూడా పంపడం జరిగిందన్నారు. అదేవిధంగా వింజరంలో కూడా ప్రతీ రైతు అవసరాలకు అనుగుణంగా ఎరువులు అందులో చర్యలు తీసుకున్నామన్నారు. ఈ సందర్భంగా రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దని హబీబ్ భాషా విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా సొసైటీలో ఉన్న ఎరువుల నిల్వలు, పంపిణీని హబీబ్ భాషా పరిశీలించారు. జిల్లాలో యూరియా,ఎరువులకు ఎటువంటి లేదని ప్రతీ రైతుకు వారి అవసరాలకు తగినవిధంగా ఎరువులు అందిస్తామన్నారు.వారివెంట వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రాజబాబు తదితరులు ఉన్నారు.

## ఆక్వా చెరువుల వివరాలు నమోదు చేయ్యకపోతే చర్యలు



**ఏలూరు,మేజర్ న్యూస్ :** జిల్లాలోని ఆక్వా సాగు చేసే చెరువుల వివరాలను విలేజ్ ఆక్వాకల్చర్ యాప్ నందు పొందుపరచాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మత్స్య శాఖ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నుండి బుధవారం విలేజ్ ఆక్వాకల్చర్ యాప్ నందు ఆక్వా చెరువుల వివరాల నమోదు ప్రగతిపై మత్స్య శాఖాధికారులతో కలెక్టర్ జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ఆక్వా సాగుకు సంబంధించి చెరువు విస్తీర్ణం, యజమాని పేరు, సాగు వివరములు, సాగుకు వినియోగిస్తున్న ఎరువులు, తదితర వివరములను యాప్‌లో సోమవారం నాటికి నమోదు చేయాలన్నారు. జిల్లాలో 26 వేల 542 చెరువులలో ఆక్వా సాగవుతుందని ,కానీ ఇప్పటికి కేవలం 5 వేల చెరువుల వివరాలు మాత్రమే యాప్‌లో నమోదు చేయడంపై కలెక్టర్ మండల స్థాయి మత్స్య శాఖ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, వివరాల నమోదు ప్రక్రియను సోమవారం నాటికి పూర్తి చేయాలనీ ఆదేశించారు.జిల్లాలో అధికంగా ఆక్వా సాగుచేస్తున్న నిడమర్రు, కలిదిండి ,మండవల్లి, ముదినేపల్లి, కైకలూరు, తదితర మండలాలకు సంబందించిన ఆక్వా చెరువుల వివరాలను సోమవారం నాటికి యాప్‌లో నమోదు చేయాలన్నారు.నిర్దేశించిన సమయంలోగా ఆక్వా చెరువుల వివరాలను యాప్ లో నమోదు చేయని సిబ్బందిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ వెట్రిసెల్వి హెచ్చరించారు. మత్స్య శాఖ జాయింట్ డైరెక్టర్ నర్సయ్య, మండల స్థాయి మత్స్య అభివృద్ధి అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాలకు ప్రజలకు వారధిగా స్వచ్ఛంద సేవా సంస్థలు






**ఏలూరు,మేజర్ న్యూస్:** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ , బుధవారం జిల్లా కోర్టు ప్రాంగణంలోని న్యాయ సేవాధికార సంస్థ భవనం నందు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని స్వచ్ఛంద సేవా సంస్థల కార్యకర్తలు,బాలలకు న్యాయ సేవాధికార సంస్థ నిర్వహించే కార్యకలాపాల పైన బాలల న్యాయ సేవల పైన అవగాహన సదస్సు నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. రత్న ప్రసాద్ మాట్లాడుతూ స్వచ్ఛంద సేవా సంస్థలు సమాజానికి అందిస్తున్న సేవలు విశేష మైనవని ప్రభుత్వాలకు ప్రజలకు వారధిగా పనిచేస్తున్నారని, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అందించే ఉచిత న్యాయ సేవల పై అవగాహన కలిగించడంలో ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు.

చైల్డ్ రైట్స్ అడ్వకసి ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ జిల్లా న్యాయ సేవాధికార సంస్థతో కలిసి ఎన్నో అవగాహన సదస్సులను ఏర్పాటు చేసిందని,మిగిలిన స్వచ్ఛంద సంస్థలు కూడా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నుంచి ఉచిత సేవల పైన అవగాహన కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ సూర్య చక్రవేణి,సి.డి.పి.ఓ.,తులసి,చైల్డ్ రైట్స్ అడ్వకసి ఫౌండేషన్ రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్ రావు, జిల్లా కార్యదర్శి రవి,సోషల్ వర్కర్ మేతర అజయ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రాధాకృష్ణ చొరవతో అత్తిలిలో ఎక్స్‌ప్రెస్ రైలు హాల్ట్

**అత్తిలి మేజర్ న్యూస్ :** ఎమ్మెల్యే రాధాకృష్ణ అత్తిలి ఎక్స్‌ప్రెస్ రైలు హాల్ట్ ఏర్పాటు చేయటం అభినందనీయమని అత్తిలి ఏ ఎమ్ సి చైర్మన్ దాసం ప్రసాద్ అన్నారు.

బుధవారం అత్తిలి ఎక్స్‌ప్రెస్ కు స్వాగతం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలోబి జె పి జిల్లా అధ్యక్షులు ఐనంపూడి శ్రీదేవి మాట్లాడుతూ రాధాకృష్ణ, కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ, చొరవతో అత్తిలిలో రైలు ఆగిందన్నారు. కార్యక్రమంలో పోలిశెట్టి చందు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# వయో వృద్ధులను ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు




**– అక్టోబరు 1న ఘనంగా వృద్ధుల దినోత్సవం నిర్వహించాలి**

**ఏలూరు,మేజర్ న్యూస్:** వయో వృద్ధులను ఇబ్బందులకు గురిచేసే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి స్పష్టం చేశారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో వయో వృద్ధుల చట్టం 2007, 2011 నిబంధనల ప్రకారం జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తల్లిదండ్రుల, వృద్ధుల పోషణ,సంక్షేమ చట్టం 2007,2011, సంక్షేమ నియమావళిపై ముద్రించిన అవగాహన కరదీపికను కమిటీ సభ్యులతో కలిసి జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆవిష్కరించారు. ఈ సమావేశానికి సంబంధిత అధికారులతోపాటు టెలి కాన్ఫిరెన్స్ ద్వారా సబ్-కలెక్టర్, నూజివీడు రెవెన్యూ డివిజనల్ అధికారి,జంగారెడ్డిగూడెం వారు హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ వయో వృద్ధుల సంరక్షణకు ఉద్దేశించిన చట్టాలపై క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలన్నారు. వృద్ధుల సమస్యలను పరిష్కరించే దిశగా వృద్ధులకు రక్షణ కల్పించేందుకు పోలీస్ శాఖలో ఒక నోడల్ అధికారిని నియమించేందుకు,ప్రతి పోలీస్ స్టేషన్‌లో వాలంటరీ కమిటీలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్.టి.సి. బస్సు ల్లో వృద్ధులకు కేటాయించిన సీట్లలో వారు కూర్చోనే అవకాశాన్ని కల్పించేందుకు బస్ కండక్టర్లకు ఓరియంటేషన్ నిర్వహించాలన్నారు. ఆసుపత్రులు, బ్యాంకులు, వివిధ పుణ్యక్షేత్రాల్లో ఎక్కువసేపు వేచివుండకుండా వృద్ధులకు ప్రాధాన్యతనిచ్చి వారి పని ముగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లాలో సీనియర్ సిటిజన్స్ కేసులకు సంబంధించి డివిజన్ స్థాయిలో మెయింట్ నెన్స్ ట్రిబునల్స్ కు 642 క్లెయిమ్స్ అందగా వాటిలో ఇంతవరకు 515 పరిష్కరించగా మరో 127 పరిష్కార దిశగా ఉన్నాయి. జిల్లా స్థాయిలో అపిలేటెడ్ కోర్టులో 10 క్లెయిమ్స్ రాగా వాటిలో 9 పరిష్కరింపబడగా 1 పరిష్కార దశలో ఉన్నది. డివిజన్ స్థాయిలో ఇందుకు సంబంధించి వచ్చిన క్లెయిమ్స్ ను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వయో వృద్ధుల క్లెయిమ్స్ పరిష్కారంలో కన్సలైజేషన్ ఆఫీసర్లను నియమించాలని జంగారెడ్డిగూడెం ఆర్డివోను కలెక్టర్ ఆదేశించారు.

– ఘనంగా అక్టోబరు 1న వృద్ధుల దినోత్సవం –

జిల్లాలో అక్టోబరు 1న వృద్ధుల దినోత్సవం పురస్కరించుకొని ఈనెల 21 నుండి 30వ తేదీ వరకు వివిధ పోటీలు, వైద్య శిబిరాలు, కుటుంబ సంబంధిత కార్యక్రమాలు తదితరాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి సంబంధిత అధికారులను ఆదేశించారు. డివిజన్ స్థాయిలో యూత్ వెల్ఫేర్ డిపార్ట్ మెంట్ వారి సహకారంతో స్థానిక కళాశాలల ప్రిన్సిపాల్స్, సీనియర్ సిటిజన్ల అసోషియేషన్ల సభ్యులతో ప్రతిజ్ఞ, వర్క్ షాప్ లు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో వృద్ధులతో కలిసి విద్యార్థులకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని ఈ సందర్భంగా వృద్ధుల తమ జీవిత విశేషాలను, విలువలను విద్యార్థులకు తెలియజేసేలా చూడాలన్నారు. వృద్ధులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం, వైద్య శిబిరాలు నిర్వహించడం చేయాలన్నారు. గ్రామాల్లో, మున్సిపాలిటీల్లో సీనియర్ సిటిజన్స్ కు సత్కరించే కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సమావేశంలో విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎ. రామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్‌తో గ్రామీణ నీటి సరఫరా అధికారి శ్రీనివాస్ భేటీ



**భీమవరం,మేజర్ న్యూస్:** బుధవారం కలెక్టరేట్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ని గ్రామీణ నీటి సరఫరా విభాగం పశ్చిమగోదావరి జిల్లా అధికారిగా పదోన్నతి పై వచ్చిన కె.శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో గ్రామీణ ప్రాంతాలలో ఎటువంటి త్రాగునీటి సమస్యలు రాకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకుని పనిచేయాలని ఆదేశించారు. ఈయన రాష్ట్ర ఇంజనీరింగ్ ఇన్ చీఫ్ కార్యాలయంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగా పనిచేస్తూ పదోన్నతి పై పశ్చిమగోదావరి జిల్లా గ్రామీణ నీటి సరఫరా అధికారిగా బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంలో ఆర్డబ్ల్యూఎస్ డి ఈ టి.శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# ఎస్‌హెచ్‌జి మహిళలకు మెరుగైన ఉపాధి అవకాశాలు





**– కల్పించే దిశగా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులు ప్రత్యేక దృష్టి**

**భీమవరం,మేజర్ న్యూస్:** కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు గుర్రపు డెక్క నుండి వర్మి కంపోస్ట్ తయారీ, ఎస్ జి హెచ్ సి మహిళల ఉపాధి అంశంపై జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి బుధవారం సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ గుర్రపు డెక్క నుండి వర్మి కంపోస్ట్ రూపొందించడంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. ప్రతి మండలంలో మూడు యూనిట్లు తప్పనిసరిగా ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. వర్మీ కంపోస్ట్ సాగు పొలాలకు,ఉద్యానవన క్షేత్రాలకు ఎంతో మేలు చేకూరుస్తుందన్నారు. వర్మీ కంపోస్ట్ తయారీ వలన యూరియా వినియోగం కూడా తగ్గుతుందన్నారు. భీమవరం మండలం గొల్లవానితిప్ప, పాలకోడేరు మండలం గొల్లల కోడేరు,ఆకివీడు మండలం సిద్దాపురం గ్రామాలలో గుర్రపు డెక్క ద్వారా కంపోస్ట్ ఎరువు తయారీ కేంద్రాలను ప్రారంభించి వినియోగంలోనికి తీసుకురావడం జరిగిందన్నారు. త్వరలో ఆకివీడు మండలం దుంపగడప, పాలకోడేరు మండలం పాలకోడేరు,కాళ్ల మండలం ఏలూరు పాడులో యూనిట్లు ప్రారంభానికి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.

ఎస్ హెచ్ జి లకు ఉపాధి అవకాశం ఏర్పాటుకు ఇది ఒక చక్కని అవకాశం అన్నారు.ఎంపీడీవోలు,వ్యవసాయ శాఖల కన్వర్జెన్సీతో డిఆర్డిఏ సమన్వయం చేసుకుంటూ పెద్ద ఎత్తున గుర్రపు డెక్క వర్మీ కంపోస్ట్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎంఎస్ఎస్ వేణుగోపాల్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, ద్వామా పీడీ డా.కెసిహెచ్ అప్పారావు, డీపీఎంలు కె.కుసుమ కుమారి,ఏపీఎంలు టి.మురళీకృష్ణ, ఏపీఎంలు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ప్రసాద్‌కు ఎమ్మెల్యే చింతమనేని అభినందనలు



**పెదవేగి,మేజర్ న్యూస్:** శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ దుగ్గిరాలలోని ఆయన క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత,మానూరు ప్రధానోపాధ్యాయులు తేర ప్రసాద్‌ను శాలువాతో సత్కరించి,అభినందించారు. మానూరుకి, దెందులూరు నియోజకవర్గానికి పేరు తీసుకొచ్చినందుకు అభినందించారు, ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు మారు మూడి. నాగభూషణం,చేబ్రోలు జాన్,కొప్పాక జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ తెలుగు పండిట్ బంటు మోహన్ రావు,ఉపాధ్యాయిని తాలాడ అరుణ,పలువురు అభినందనలు తెలిపారు.

## ఘనంగా ఆర్టీసీ జోనల్ చైర్మన్ అప్పల నాయుడు పుట్టినరోజు వేడుకలు



**ఏలూరు,మేజర్ న్యూస్:** ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, జనసేన పార్టీ ఉభయ పశ్చిమగోదావరి జిల్లా అధికార ప్రతినిధి, ఏలూరు నియోజకవర్గ ఇన్చార్జ్ రెడ్డి అప్పలనాయుడు 55వ పుట్టిన రోజు వేడుకలు పండుగ వాతావరణంలో బుధవారం ఘనంగా జరిగాయి. జనసేన పార్టీ 50వ డివిజన్ ఇంచార్జీ ముత్యాల కొండబాబు అండ్ బ్రదర్స్ ఆధ్వర్యంలో మార్కెట్ యార్డు వద్ద ఏర్పాటు చేసిన రెడ్డి అప్పలనాయుడు పుట్టినరోజు వేడుకలకు నియోజవర్గం నుంచి వేలాది మంది తరలి వచ్చారు. నిమ్మకాయల మార్కెట్ యార్డు వద్ద జరిగిన రెడ్డి అప్పలనాయుడు జన్మదినోత్సవ వేడుకలకు కుల మతాలు, పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు విచ్చేసి రెడ్డి అప్పలనాయుడుకు బొకేలు అందించి,పూల మాలలు వేసి, శాలువాలు కప్పి,ఆయన చేత కేక్‌లు కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు.అప్పల నాయుడు పుట్టినరోజు వేడుకలకు తరలివచ్చిన ప్రజలతో మార్కెట్ యార్డు ప్రాంతం, ఏలూరు రైల్వే స్టేషన్ రోడ్డు, పరిసర ప్రాంతాలు కిటకిటలాడాయి. అనంతరం పుట్టినరోజు సందర్భంగా వేడుకలకు విచ్చేసిన వేలాదిమందికి రెడ్డి అప్పలనాయుడు అభిమానులు, శ్రేయోభిలాషులు విందు భోజనం అందజేశారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నారా శేషు, లెమన్ మర్చంట్స్ స్టేట్ ప్రెసిడెంట్ ఉప్పలపాటి చక్రపాణి, మార్కెట్ యార్డు డైరెక్టర్ ముత్యాల రామారావు,పట్టణ తూర్పు కాపు సంఘం నాయకులు, పలువురు కార్పోరేటర్లు, పలువురు ఆర్టీసీ ఉన్నతాధికారులు,పలువురు నగర ప్రముఖులు,లెమన్ వర్తక సంఘం నాయకులు, పార్టీలకు అతీతంగా వేలాది మంది అభిమానులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో ఆశ్రం ఆసుపత్రి డాక్టర్ మృతి



**ఏలూరు,మేజర్ న్యూస్:** పల్నాడు జిల్లా ముప్పాళ్ళ మండలం ఎరికపాలెం గ్రామానికి చెందిన డాక్టర్ బత్తుల శివరామకృష్ణ (38) వైద్య విద్యను అభ్యసించి ప్రస్తుతం ఆశ్రం ఆసుపత్రిలో ఇంటర్న్యూ కేర్ యూనిట్ విభాగంలో వైద్యులుగా విధులు నిర్వహిస్తున్నారు.

విధులకు హాజరు కావాల్సిన వ్యక్తి హాజరు కాకపోవడంతో ఆశ్రం సెక్యూరిటీ సిబ్బంది తలుపులు తీసి లోనికి వెళ్లి చూడగా ఆయన మృతి చెంది కింద పడి ఉన్నాడు. అయితే ఎనస్తీషియా అధిక మోతంలో తీసుకోవడంతో అతను మృతి చెందినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో వెల్లడైంది.రూరల్ ఎస్ఐ నాగబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# 14న స్త్రీశక్తి సభ విజయవంతం చేయాలి : ఎమ్మెల్యే బాలరాజు





**కొయ్యలగూడెం రూరల్ ,మేజర్ న్యూస్ :** స్థానిక మార్కెట్ యార్డ్ నందు ఈ నెల 14న నిర్వహించే స్త్రీ శక్తి పథకం విజయోత్సవ సభ ఏర్పాట్లను పరిశీలించిన పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభా ప్రాంగణంలో పాల్గొనే వారికి ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ప్రతిష్టమైన ఏర్పాట్లు నిర్వహించాలని సభకు మహిళలు ,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనే సభను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం పరింపూడి గ్రామానికి చెందినటువంటి కడకట్ల గంగ భవాని ఇటీవల అనారోగ్యానికి గురై ,హైదరాబాద్‌లో నిజం హాస్పిటల్ నందు పరీక్షలు నిర్వహించగా గుండె సంబంధిత సమస్యతో ఉన్నట్లు వైద్యులు తెలిపారు. తక్షణమే శస్త్ర చికిత్స నిర్వహించాలని తెలపడంతో ఆర్థిక పరిస్థితి సహకరించక ఇబ్బంది పడుతున్న , విషయం జనసేన కొయ్యలగూడెం టౌన్ ప్రెసిడెంట్ మాదేపల్లి శ్రీను దృష్టికి తల్లిదండ్రులు తెలియపరచగా సమస్యను శాసన సభ్యులకు వివరించి 24 గంటలు వ్యవధిలో చెక్కు వచ్చేలా కృషిచేసి బుధవారం కొయ్యలగూడెం ఏఎంసీ మార్కెట్ యార్డ్ నందు బాధితులకు 2లక్షల50వేల రూపాయల సీఎం సహాయ నిధి చెక్కును అందజేశారు. ఇదే గ్రామానికి చెందిన ఏపూరి రాధాకృష్ణ,కు కూడా చెక్కును అందజేశారు అనంతరం లైటింగ్ వాసు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి గణపతి మండపానికి చేరుకుని స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించి ఆశీస్సులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనసేన కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్, కరాటం ఉమా,కొయ్యలగూడెం టౌన్ ప్రెసిడెంట్ మాదేపల్లి శ్రీను,మండలఅధ్యక్షులు తోట రవి,గంగిరెడ్లమేఘాల దేవి, వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్పర్సన్ దుగ్గిన శ్రీను, కోన కుమార్, పారేపల్లి నరేష్ పలువురు పాల్గొన్నారు.

# సొసైటీ చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపిన యాదవ సంఘం నాయకులు



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్ :** మల్లుకుంట సొసైటీ చైర్మన్ బాధ్యతలు చేపట్టిన శీలం వినయ్ సాయికు యాదవ సంఘం ప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి శీలం వెంకటేశ్వరావు తనయుడు శీలం వినయ్ సాయికి మల్లు కుంట సొసైటీ చైర్మన్ పదవి చేపట్టిన సందర్భంగా కూటమి ప్రభుత్వానికి, పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. పోలవరం నియోజకవర్గం యాదవ సంఘం నాయ కులు శీలం వినయ్ సాయియాదవ్‌ని సాలువతో సత్కరించారు. తెలుగుదేశం ప్రభుత్వంలో యాదవులకి బీసీలకు మరింత ఉన్నతమైన పదవులు ఇచ్చి బీసీల పార్టీ అని నిరూపించుకొన్నారని పేర్కొన్నారు. టిడిపి పార్టీకి ఎప్పుడు బీసీలు వెన్నుదండిగా ఉండి రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో బీసీలందరు కలిసికట్టుగా పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నాలి శ్రీనివాస్ యాదవ్, చెన్నారావు, జమ్మి కృష్ణ, రాము, నాగబాబు, ఉప సర్పంచ్ పాలగాని నాగరాజు, టిడిపి బీసీ సెల్ మండల అధ్యక్షులు తోట బాలరాజు, తోట పుల్లారావు, పేరు బోయిన దాము తదితరులు పాల్గొన్నారు.

# తూర్పు తాళ్ళు బాధితులకు చాగంటి రూ.50వేలు ఆర్థిక సహకారం



**నరసాపురం రూరల్, మేజర్ న్యూస్ :** ఇటీవల మండలంలోని తూర్పు తాళ్ళు గ్రామంలోవినాయక చవితి నిమజ్జన కార్యక్రమంలో ట్రాక్టర్ ప్రమాదానికి గురై మృతి చెంది, గాయపడిన కుటుంబ సభ్యులను ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల డీసీఎంఎస్ చైర్మన్ చాగంటి మురళీకృష్ణ పరామర్శిం చారు. ఆ కుటుంబాల సభ్యులకు ధైర్యం చెప్పి మృతి చెందిన కడియం దినేష్ నాయుడు కుటుంబ సభ్యులకు ఇరవై వేలరూపాయిలు,తిరుమల బుజ్జి కుటుంబ సభ్యులకు పదివేల రూపాయిలు,గురుజు మురళి కుటుంబ సభ్యులకు పదివేల రూపాయలు గాయపడిన కంచర్ల ప్రసాద్ కుటుంబనికి ఆర్థిక సహాయం అందజేశారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో మురళీకృష్ణ సోదరుడు, లక్ష్మనేశ్వరం సొసైటీ చైర్మన్ చాగంటి పార్థసారథి, పెంటపాటి ప్రసాద్, కొండవీటి ఉదయ్ తో పాటు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ



**నరసాపురం రూరల్, మేజర్ న్యూస్ :** ఐసిడి ఎస్ మొగల్తూరు ప్రాజెక్టు పరిధి వేములదీవి ఈస్ట్ గ్రామంలో కిశోర బాలికలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ అధ్యక్షత వహించారు.

సభలో మొగల్తూరు ప్రాజెక్ట్ పిఓ ఊర్మిళా మాట్లాడుతూ మిషన్ శక్తి కార్యక్రమంలో భాగంగా10 రోజులుపాటు వివిధ గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహిళలు,కిషోరి బాలికల ఆరోగ్యం,పోషకాహారంపై, ఉన్నత విద్య, వృత్తి పరమైన శిక్షణ ద్వారా మహిళా సాధికారాతపై వివరణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సి. హెచ్ దుర్గా భవాని,జి ఎం ఎస్ కే వి.చేతన దుర్గా,అంగన్వాడీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రస్తుత డిజిటల్ విప్లవంలో మొబైల్ ద్వారా అందించే సేవలు కీలకం

**– కాబి ఇంటర్నేషనల్ సంస్థ అధికార ప్రతినిధి మధు మంజరి**



**పెనుమంట్ర, మేజర్ న్యూస్ :** ప్రస్తుత డిజిటల్ విప్లవంలో మొబైల్ ద్వారా అందించే సేవలు కీలకం కానున్నాయని కాబి ఇంటర్నేషనల్ సంస్థ అధికార ప్రతినిధి మధు మంజరి అన్నారు. బుధవారం మండలంలోని మార్టేరు ఎన్ జి రంగా ప్రాంతీయ వ్యవసాయ పరిశో ధనా స్థానం ప్రాంగణంలోజరిగిన రెండో రోజు మొబైల్ శిక్షణ అనంతరం జరిగిన ముగింపు కార్యక్రమంలో ఆమె మాట్లా డారు.ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, కాబి ఇంటర్నేషనల్ సంయుక్త ఆధ్వర్యంలో ప్లాంట్‌వైజ్‌ప్లస్ మొబైల్ అప్లికేషన్‌సభాధ్యక్షులు డా.టి.శ్రీనివాస్ మాట్లాడుతూ డిజిటల్ విప్లవం కారణంగా ప్రజలంతా సెల్ ఫోన్ ఉపయోగించి అన్ని పనులు చేస్తున్నారని అన్నారు. ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విఃస్వ విద్యాలయానికి చెందిన శాస్త్రవేత్తలు క్షుణ్ణంగా పరిశీలించి ఆమోదించింది కాబట్టి, రైతులు ఈ సమాచారాన్ని నిరభ్యంతరంగా ఉపయోగించుకోవచ్చని తెలిపారు. కాబి నుండి మధు మంజరి మాట్లాడుతూ కాబి అనేది ఎటువంటి లాభాపేక్ష లేకుండా పనిచేస్తున్న సంస్థ అని,కనుక,మా సంస్థ తీసుకు వస్తున్న మొబైల్ అప్లికేషన్ లను తప్పని సరిగా రైతులంతా వినియోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన వ్యవసాయ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు, పాల్గొన్నారు.

# విద్యార్థులకు భవిష్యత్ నిర్ణయం తీసుకోవడంపై శిక్షణ




**నర్సాపురం, మేజర్ న్యూస్ :** జూనియర్ ఛాంబర్ ఇంటర్ నేషనల్ (జేసిఐ) ఆధ్వర్యంలో పట్టణంలోని చిన్నమామిడిపల్లి హైస్కూల్‌లో బుధవారం డిసిషన్ మేకింగ్ (నిర్ణయం తీసుకోవడం)పై శిక్షణ కార్యక్రమం జరిగింది.విద్యార్థులకు శిక్షణ,భవిష్యత్తును నిర్ణయించు కునే ఆలోచనను ఈ సంస్థ ద్వారా అందిస్తున్నారు.ఈ శిక్షణను డాక్టర్ మౌని కావలి నిర్వహించి,ప్రత్యేకంగా 10వ తరగతి విద్యార్థులకు ఉన్నత విద్యలో సరైన దిశ ఎంచుకోవడం, భవిష్యత్ లక్ష్యాలను నిర్ణయించడం, వాటిని సాధించడానికి తీసుకోవాల్సిన నిర్ణయాలు అనే అంశాలపై విలువైన సూచనలు అందించారు. విద్యార్థులకు, నాయకత్వం, నైపుణ్యం తదితర అంశాలపై శిక్షణలు నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమం జేసీఐ నర్సాపురం స్థానిక ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్ పెన్మెత్స వెంకట సుబ్బరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. హై స్కూల్ హెడ్‌మాస్టర్ బి సూర్యకుమారి తదితరులు పాల్గొన్నారు.

# పరెడ్డి వెంకాయమ్మ జ్ఞాపకార్థం ఉచిత మెగా వైద్య శిబిరం





**– ప్రారంభించిన సొసైటీ చైర్మన్ కొల్లూరి రాంబాబు,పరెడ్డి లక్ష్మి రెడ్డి**

**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్ :** మండలంలోని దర్భగూడెంలో పరెడ్డి వెంకాయమ్మ 13వవర్ధంతిసందర్భంగా వారి కుమారుడు పరెడ్డి శ్రీనివాసరెడ్డి, శారదదంపతులు వెంకాయమ్మ వర్ధంతిని పురస్కరించుకొని జంగారెడ్డిగూడెం రాజా హాస్పటల్ డాక్టర్ ముప్పన రాజేష్ రెడ్డి, డాక్టర్ సుష్మ ముప్పన ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. బుధవారం పరెడ్డి వెంకాయమ్మ13వ వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు పరెడ్డి శ్రీనివాసరెడ్డి,శారద దంపతులు వెంకాయమ్మ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ జంగారెడ్డిగూడెం రాజా హాస్పిటల్ వారు చేస్తున్న సేవలు ఎనలేనివని వారు అందిస్తున్న తమ గ్రామ నివాసి కావడం మాకు ఎంతో ఆనందంగా ఉందని,ఈ ఏజెన్సీ ప్రాంతం జంగారెడ్డిగూడెం లో హాస్పటల్ నిర్మించటం విశేషమని అన్నారు. ముందుగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొల్లూరి రాంబాబు, పరెడ్డి లక్ష్మిరెడ్డి చేతుల మీదుగా ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ సున్నం ఉషారాణి,ఉప సర్పంచ్ కేతిరెడ్డి రాఘవరెడ్డి, ఎంపీటీసీ కంచర్ల సుధారాణి,ఎంపీటీసీ సున్నం సురేష్,పైడిమర్ల జగన్మోహన్ రెడ్డి, అంబటి పుల్లారెడ్డి, పైడిమర్ల ప్రసాద్ రెడ్డి,పరెడ్డి పిచ్చిరెడ్డి, అలవాల వెంకటరెడ్డి, ముప్పిడి సురేష్ రెడ్డి,కేతిరెడ్డి నెహ్రూ రెడ్డి, పైడిమర్ల దుర్గా రెడ్డి,పుల్లారెడ్డి, కృష్ణారెడ్డి,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఉచిత మెగా వైద్య శిబిరంలో 352మందికి వైద్యపరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు.